## రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి



వి.కోట, నవంబర్ 23 ప్రభాతవార్త: పలమనేరు -వి కోట ప్రధాన రహదారిలోని చర్చి వద్ద ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం,టిప్పర్ ఢీకొన్న సంఘటనలో ఓ మహిళ మృతి చెందింది. స్థానికుల కథనం మేరకు.. వి.కోట మండలం గాండ్లపల్లికి చెందిన మోహన్ భార్య వరలక్ష్మి (28) వి.కోటలో బ్యూటీ పార్లర్ నిర్వహిస్తోంది. ఆదివారం రాత్రి స్కూటీపై ఇంటికి వెళ్లే క్రమంలో రోడ్డు దాటుతుండగా అటుగా వెళుతున్న టిప్పర్ ఆమెను ఢీకొంది. దీంతో రోడ్డుపై పడి ఉన్న ఆమెను గమనించిన స్థానికులు వి.కోట ప్రభుత్వాసు పత్రికి తరలించారు. వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు.మృతురాలికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.ప్రమాద విషయం తెలుసుకున్న మృతురాలి బంధువుల ఆర్తనాదాలతో ప్రభుత్వాసుపత్రి ప్రాంగణం మారుమ్రోగింది.రోడ్డు ప్రమాదంగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలమనేరుకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ సోమశేఖర్ రెడ్డి తెలిపారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



తిరుచానూరు పంచమి తీర్థానికి సిద్ధంగా ఉన్న పద్మావతి పుష్కరిణి

# అఖిలాండం వద్ద నియంత్రణ ఏదీ!?

### -భక్తులకు భద్రత కరువు! -మసిబారుతున్న దీపస్తంభాలు



తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి: ఇష్టదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా ఆలయానికి ఎదురుగా ఉన్న అఖిలాండం వద్ద కర్పూరం వెలిగించి కొబ్బరికాయలు కొట్టే ప్రాంతంలో భక్తుల నియంత్రణ కరువైంది. భక్తులు ఉదయం, మధ్యాహ్నం వేళల్లో పెద్దసంఖ్యలో ఇక్కడ గుమికూడి స్వామివారికి కర్పూర హారతులు, నేతిదీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకుంటుంటారు.ఇలాంటి చోట్ల కనీసం భక్తులను నియంత్రిం చి...వరుస క్రమంలో అనుమతించే విషయంపై అటు టిటిడి అధికారులుగానీ ఇటు విజిలెన్స్, పోలీసులు గానీ పట్టించు కోవడం లేదు. పెద్దసంఖ్యలో గుమికూడుతుంటారు. పైగా కర్పూరం వెలిగించి కొబ్బరికాయ కొట్టేందుకు భక్తులు గుంపులుగుంపులుగా వస్తుండటంతో ఒకరిమధ్యఒకరికి తోపులాట కూడా జరుగుతోంది. ఇటీవల ఓ మహిళ చీర కొంగుకు దీపం తగిలి మంటలువ్యాపించాయి. అక్కడ భక్తులు వెంటనే అప్రమత్తతతో మంటను ఆర్పివేయడంతో ప్రమాదం తప్పింది. ఇలా రోజువారీగా సుమారు 20వేలమంది వరకు భక్తులు ఆలయానికి ఎదురుగా అఖిలాండం వద్దకు వచ్చి కొబ్బరికాయలు కొట్టి చివరగా మొక్కులుతీర్చుకోవడం జరుగుతుంది. సమీపంలోనే బేడి ఆంజనేయస్వామి ఆలయం కూడా ఉంది. కర్పూర దీపాలు వెలిగించడం,నేతి దీపాలు వెలిగించడం వల్ల అక్కడ శంఖుచక్రంనామం ప్రతిరూపాలతో ఉండే దీప స్తంభాలు కూడా మసిబారి నల్లగా మారిపోయాయి.కర్పూరం వేడికి,నేతిదీపాల వేడికి దీపస్తంభాలు కరిగిపోతున్నాయని భక్తులు చెబుతున్నారు. వేకువమాజము నుండి అర్ధరాత్రి వరకు అఖిలాండం వద్ద ఎత్తుగా కర్పూరం ,నూనెదీపాలు వెలుగుతుంటాయి. దీనివల్ల అక్కడ అవి కరిగిపోతున్నాయని కార్మిక సిబ్బంది చెబుతున్నారు. టిటిడి అధికారులు అఖిలాండం వద్ద ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా భక్తులను కట్టడిచేయాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు.

### చంద్రప్రభ వాహనంపై

# పద్మపత్ర విశాలాక్షి







ఆదివారం రాత్రి చంద్రప్రభ వాహనంపై నాలుగుమాడావీధుల్లో విహరిస్తున్న పద్మావతి దేవి

# పోటెత్తిన భక్త జనం: రికార్డుస్థాయిలో పూజలు

శ్రీకాళహస్తి,నవంబర్ 23 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో పోటెత్తింది. ఉదయం నుంచి ఆలయంలో ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది. వేకువ జాము నుంచే ఆలయంలో భక్తులు శివనామస్మరణ చేస్తూ పునీతం చేసారు.సాయంత్రం ఆలయాధికారులు అ ందించిన సమాచారం మేరకు పాతిక వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి వివరించారు. రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 4 వేలు జరిగినట్లు వివరించారు. ఇక సంస్కరణలతో ప్రతి ఒక్కరు టిక్కెట్లు కొనుగోలు చేయాలనే నిబంధనలతో ప్రత్యేక దర్శనానికి వెళ్ళే భక్తులు అతిధులు సుమారు 6వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు వివరించారు. ఇక ప్రసాదాలు సుమారు పాతికవేలు అమ్ముడుపోయినట్లు వివరించారు.

**ప్రత్యేక పర్యవేక్షణ: భక్తుల తిప్పలు**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులకు సుదర్శనం కల్పించుటకు ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి ఎన్నో పథకాలు,సంస్కరణలతో ముందుకు వెళుతున్నారు. అయితే దళారులు ఏదో ఒక దారిలో తమ పబ్బం గడుపుకొనుటకు ప్రయత్నిస్తూనే ఉన్నారు.ఆలయాధికారులు ఎన్ని సంస్కరణలు అమలు చేస్తున్నా దళారులు సూక్ష్మంలోనే దారులు వెతుక్కుంటూ ముందుకు నడుస్తున్నారు.దర్శనాలకు భక్తులు తిప్పలుపడుతూనే ఉన్నారు. టిక్కెట్లు కొనుగోలు చేసినా సరైన సమాచారం లేనందువల్ల భక్తుల తిప్పలు వారివే అన్నట్లు మారింది.



శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి నిరీక్షిస్తున్న భక్తులు



శ్రీ యోగనారాయణ అలంకారంలో సూర్యప్రభ వాహనంపై అష్టైశ్వర్య ప్రధాయిని అలివేలుమంగ

తిరుచానూరు, నవంబర్ 23, ప్రభాతవార్త: తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మో త్సవాల్లో ఏడవరోజు అయిన ఆదివారం ఉదయం శ్రీ యోగనారాయణ అలంకారంలో సూర్యప్రభ వాహనంపై అష్టైశ్వర్య ప్రధాయిని అలివేలుమంగ భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా సా యంత్రం చంద్రప్రభ వాహనంపై వెన్నముద్ద కృష్ణుడి అలంకారంలో పద్మపత్ర విశాలాక్షి తిరు మాడవీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహిం చారు. ఈ సందర్భంగా అమ్మవారిని సుప్రభాతంతో మేలుకొలుపి సహస్రనామార్చన నిత్యఅర్చన నిర్వ హించారు. తర్వాత అమ్మవారి ఉత్స వర్లను వాహన మండపంకు వేంచేపుచేసి యోగ నారాయణుని అలంకారంలో సూర్యప్రభ వాహనంపై కొలువుదీ ర్చారు. అనంతరం తిరుమాడ వీధులలో భజనలు కోలాటాల నడుమ తేజోమయి భక్తులను అనుగ్ర హించారు. మధ్యాహ్నం ఆలయ ముఖమండపం వద్ద స్నపన తిరుమంజనం కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం వాహనం మండపంకు అమ్మవారి ఉత్స వర్లను వేంచేపు చేసి వివిధ రకాల పుష్పాలు వజ్ర వైడూర్య మణి మాణిక్యాలతో స్వర్ణ లంకార శోభితురాలు అయినా పద్మపత్ర విశాలాక్షిని వెన్నముద్ద కృష్ణుడి అలంకారంలో చంద్రప్రభ వాహ నంపై కొలువుతీర్చారు. తరువాత భజనలు, కోలాటాలు నడుమ శ్రీ మహాలక్ష్మి భక్తులను అనుగ్ర హించారు. పెద్ద సంఖ్యలో భక్తులు కర్పూర నీరాజ నాలతో అమ్మవారి కృపా కటాక్షాలకుపాత్రులైనారు. ఈ కార్యక్రమంలో వాహనసేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఈఓ అనిల్ కుమార్ సింగల్, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, జేఈఓ వీరబ్రహ్మం సివిఎస్వో కే.వి.మురళీకృష్ణ, తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు, ఆలయ డెప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, సూపర్డెంట్ రమేష్,ప్రసాద్, సీఐ సునీల్ కుమార్, ఏవీఎస్ఓ రాధాకృష్ణమూర్తి, ఎస్ఐ సాయి నాథ్, ఆర్జిత ఇన్స్పెక్టర్ చలపతి, వాహనం ఇన్స్పె క్టర్ సుభాస్కర్, ప్రసాదం ఇన్స్పెక్టర్ సుబ్బరా యుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సాయిబాబా సేవలు విశ్వవ్యాప్తం



చిత్తూరు, నవంబర్ 23 ప్రభాతవార్త: భగవాన్ శ్రీ సత్య సాయిబాబా సేవలు విశ్వవ్యాప్త మని, వారి సందేశాలు కోట్లాదిమంది భక్తుల హృద యాల్లో నిక్షిప్తమై వున్నాయని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని వివేకానంద భవన్ ప్రాంగణంలో ఆదివారం కలెక్టర్ సుమిత్ కుమార్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి వేడు కలను జ్యోతి ప్రజ్వలనతో భక్తుల సమక్షంలో ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ సత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లా డుతూ భగవాన్ శ్రీ సత్య సాయిబాబా జ యంతిని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడంతో రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో శ్రీ సత్యసాయిబాబా జ యంతి వేడుకలు జరుగుతున్నాయన్నారు. శ్రీ సత్య సాయిబాబా తన సేవలతో మారు మూల గ్రామమైన పుట్టపర్తికి ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకువచ్చారన్నారు. రా యలసీమ ప్రజల దాహార్తి తీర్చిన మానవతా మూర్తి గా సత్య సాయిబాబా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.అలాగే పేదలకు ఉచిత విద్య, అత్యాధునిక వైద్య రంగాల్లో బాబా సేవలు విశ్వ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయన్నారు. ఈ కార్యక్ర మంలో చుడా ఛైర్‌పర్స న్ కఠారి హేమలత, జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్, జిల్లా అధికారు లు, కలెక్టరేట్ సిబ్బంది, సత్య సాయిబాబా భక్తు లు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబా శత జయంతి వేడుకలు



తిరుపతి కలెక్టరేట్,నవంబర్ 23 ప్రభాతవార్త : భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవలు విశ్వవ్యాప్తం... వారి సందేశాలు కోట్లాదిమంది భక్తుల హృదయాల్లో సంక్షిప్తం..అని డిఆర్ఓ నరసింహులు సత్యసాయిబాబా సేవలను కొనియాడారు. ఆదివారం ఉదయం కలెక్టరేట్ మీటింగ్ హాల్లో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి వేడుకలను జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా నిర్వహించారు. తొలుత సత్యసాయిబాబా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. పూజాకార్యక్రమాలతో బాబా సేవలను స్మరించుకున్నారు. డిఆర్ఓ నరసింహులు భగవాన్ సత్యసాయిబాబా జయంతిని రాష్ట్రపండుగగా రాష్ట్రప్రభుత్వం ప్రకటించి, రాష్ట్రమంతా పండుగ వాతావరణంలో వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సత్యసాయిబాబా తన సేవలతో మారుమూల గ్రామమైన పుట్టపర్తికి ప్రపంచస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారని, రాయలసీమ ప్రజల దాహార్తి తీర్చిన మానవతామూర్తిగా సత్యసాయిబాబా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.

## పరకామణి కేసు కొత్తమలుపులో

# రవికుమార్ కాల్‌డేటానే ప్రధానం!



ప్రభాతవార్త-తిరుపతి: తిరుమల పరకామణి చోరీ ఘటనపై మళ్ళీ కొత్త మలుపు తిరిగి మధ్యవర్తిత్వంతో రాజీచేసిన కేసులో కీలక సూత్రధారులు ఎవరనే తేల్చేందుకు సిఐడి సిద్ధమవుతోంది. ఈ కేసులో రానున్న రోజుల్లో ఎవరూ ఊహించలేని విధంగా దర్యాప్తు జరిగితే అసలు ఏ కోణంలో ఎవరు లబ్ధిపొందా రనేది తేల్చాలనేది టిటిడి బోర్డు భావించిన విషయం. ఇప్పటికే ఈ కేసులో ఫిర్యాదిదారుడు, కీలక వ్యక్తి పూర్వ పరకామణి ఏవిఎస్ఓ వైవి సతీశ్‌కుమార్ ప్రాణాలు కోల్పోవడం జరిగింది. అయితే కీలక ఫిర్యాది మరణించడంతో కేసు మూసివేయకుండా ఇప్పుడు కొత్తగా తిరుమల పోలీసులకు క్రిమినల్ కేసుగా ఫిర్యాదు చేసి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని భావిస్తున్నారు. భక్తులు కానుకలుగా సమర్పించుకున్న నగదునే చోరీచేయడం వెనుక అసలు ఎవరున్నారనేది తేల్చి భక్తుల ముందు, చట్టం ముందు బహిరంగం చేయాలనేది బోర్డు నిర్ణయంగా తెలుస్తోంది. 2023 ఏప్రిల్‌లో తిరుమల పరకామణిలో జరిగిన 920 అమెరికన్ డాలర్ల చోరీలో అప్పట్లో నమోదైన కేసు పరిధి పరిమితంగానే ఉందనే కోణంలో అదే ఉదంతంపై మరోకేసు నమోదుకు టిటిడి బోర్డు నిర్ణయించింది. సమగ్రంగా విచారణ చేపట్టి నిందితుడిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిన కొందరు పోలీస్ అధికారులు, టిటిడి గత బోర్డు పెద్దలు, టిటిడి ఓ అధికారి కలసి నిందితుడ్ని అరెస్ట్ చేయకుండా చూశారనేది ఇప్పుడు దుమారంగా మారింది. ఈ మొత్తం వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన గత బోర్డులో పెద్దలు ,టిటిడి ,పోలీస్ అధికారుల పాత్ర ఏంటనేది తేల్చడానికి వారెవరనేది డిసెంబర్ 2వతేదీకి వెలుగుచూడనుంది. రవికుమార్ కూడబెట్టిన ఆస్తులు,కుటుంబసభ్యుల ఆస్తులు, బ్యాంక్‌ఖాతాలు, లోక్‌అదాలత్‌లో రాజీతో ఎవరెవరికి ఎంత మొత్తంలో లాభపొందారనే వివరాలు రాబట్టడంలో ఆయన కాల్‌డేటా ఆధారంగా సిఐడి పోలీసులు విచారణ వేగవంతం చేస్తున్నారు. చోరీ జరిగిన రోజు నుండి రాజీచేసుకున్నవరకు నిందితుడు ఎవరెవరితో ,ఎంతకాలంగా,ఎన్ని రోజులు మాట్లాడారు,ఎవరితో వాట్సాప్ ఛాటింగ్‌లుచేశాడు ఆధారాలు సేకరిస్తున్నారు. ఆయనతో సంభాషించిన వారి కాల్‌డేటాను కూడా పరిశీలించనున్నట్లు తెలుస్తోంది.రవికుమార్ పేరున అతనికుటంబసభ్యుల పేరున ఉన్న ఆస్తులు ఎవరిపేరున మారాయనేది తమిళనాడు ప్రభుత్వం నుండి సమాచారం అందితే ఈ మొత్తం కేసులో చిక్కుముడివీడిపోనుందనేది సమాచారం.

# జంట ఏనుగుల దాడిలో వరిపంట నష్టం

### - నూలుకుంట అటవీప్రాంతంవైపు వస్తున్న గజరాజులు ..కదలికలపై నిఘా !!

కుప్పం, నవంబర్ 23 ప్రభాతవార్త రామకుప్పం మండలంనుంచి కుప్పం మండలం కంగుంది రిజర్ ్వఫారెస్ట్‌లోకి శనివారం జంట ఏనుగులు ప్రవేశించిన విషయం విదితమే. ఈ ఏనుగులు తిర్లాబండ ప్రాంతంలో రైతులు సాగు చేస్తున్న వరి పంటతో పాటు కొబ్బరి చెట్లను ధ్వంసం చేశాయి. అక 2డనుంచి మరలా ఏనుగులు దారి మార్చాయి. ఆదివారం సాయం త్రం నాటికి నూలుకుంట అటవీ



ప్రాంతం వైపు వస్తున్నట్లు గుర్తించామని ఎఫ్ఆర్వో జయశంకర్, డిఆర్వో సమీర్ బాషా తెలిపారు. కాగా ఏనుగుల కదలికలను ఎప్పటికప్పుడు ట్రాకర్ల సాయంతో కనిపెడుతున్నట్లు చెప్పారు. ఈ జంట ఏనుగులను తమిళనాడు అటవీ ప్రాంతంలోకి మళ్లించేందుకు చర్యలుచేపట్టామని ఎఫ్ఆర్వో తెలిపారు. రాత్రిపూట ఎవరూ ఇళ్లనుంచి బయటకు వచ్చి పొలాల వైపు వెళ్లరాదని సూచించారు.

# కాణిపాకంలో అయ్యప్ప భక్తుల రద్దీ

### క్యూకాంప్లెక్స్ నిండి ఆలయ బయట బారులు తీరిన భక్తులు

కాణిపాకం, నవంబర్ 23 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిది ్ధ వినాయక స్వామి అలయం ఆదివారం పోటె త్తిన అయ్యప్ప భక్తుల రద్ధీతో శబరిమలను తలపిస్తోంది. కాణిపాకం ఆలయంలోనే కాదు ఆలయ పరసరాలన్ని అయ్యప్ప భక్తులతో కిటకిటలాడాయి. వాహన పార్కింగ్ స్థలాలన్ని అయ్యప్ప భక్తుల వాహనాలతో కిటకిటలాడాయి. కార్తీకమాసం సందర్భంగా శబరిమల ఆలయంలో దర్శనాలు ప్రారంభం కావడంతో వివిధ ప్రాంతాలకు చెందిన అయ్యప్ప దీక్ష భక్తులు శబరిమల దర్శనం కోసం పెద్దఎత్తున తరలివెళుతున్నారు. శబరిమల దర్శనంకు వెళ్ళే అయ్యప్పభక్తులు ముందుగా విఘ్ననాయకుడైన కాణిపాకం వినాయకునికి దరి ్శం చుకోవడం ఆనవాయితీ. ఈమేరకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా అయ్యప్ప భక్తులు కాణి పాకం స్వామిదర్శనంకోసం భారీగా తరలివచ్చారు. అలాగే సాధారణ భక్తులు కూడా ఆదివారం సెలవు రోజు కావడం, పెళ్ళిళ్లు భారీగా జర గడంతో వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చారు. సాధారణ భక్తులతో పాటు అయ్యప్ప భక్తులు తరలిరావడంతో ఆలయంలో విపరీతమైన రద్ది నెలకొంది. వేకువజామున నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని అయ్యప్ప భక్తులతో కిటకిటలాడాయి. అయ్యప్ప భక్తులు వేకువజామున నుండి స్వామి దర్శనంకోసం క్యూలైన్లలో బారులు తీరి నిలబడ్డారు.ఆలయ క్యూకాంప్లెక్స్, క్యూలైన్లు పూర్తిగా నిండిపో వడంతో ఆలయం వెలుపల భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం బారులు తీరి వేచి వుండాల్సిన పరిస్ ్థతి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లలో గంటల తరబడి వేచివుండడం గమనార్హం. అలాగే అయ్యప్పభక్తులు వచ్చిన వివిధ రకాల వాహనాలతో కాణిపాకం పార్కింగ్ స్థలాలు, పరిసరాలన్ని నిండిపోయాయి. అంచనాలకు మించి భక్తులు ఆలయ దర్శనార్థం తరలిరావడంతో వారికి త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పించడం దేవస్థానం అధికారులకు తలకుమించిన భారంగా తయా రైంది. ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు సుమారు 30 వేల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు తెలస్తోంది. భక్తులకు అసౌకర్యం కలుగకుండా భక్తులందరికి త్వరితగిన స్వామి





అయ్యప్ప భక్తులతో కిటకిటలాడుతున్న కాణిపాకం ఆలయ మాడావీధులు  వాహనాలతో కిటకిటలాడుతున్న పార్కింగ్ ప్రదేశాలు

## మురికినీటి కాలువలను నిర్మించండి



రొంపిచెర్ల, నవంబర్ 23, ప్రభాతవార్త: రొంపిచెర్ల గ్రామ పంచాయతీ, ఇందిరమ్మ కాలనీలో మురికినీటి కాలువలను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. ఇందిరమ్మ కాలనీలో గత 15 సంవత్సరాల క్రితం ఇల్లు నిర్మించుకున్నారు. సీసీ రోడ్లు కూడా వేశారని తెలిపారు. అయితే పూర్తి స్థాయిలో మురికినీటి కాలువలను నిర్మించ లేదని గ్రామస్థులు వాపోతున్నారు. దీని వలన దోమలు అభివృద్ధి చెంది విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు తగు చర్యలు తీసుకొని ఇందిరమ్మ కాలనీలో మురికినీటి కాలువలను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రారంభానికి నోచుకోని శుద్ధి నీటి కర్మాగారం

పాలసముద్రం, నవంబరు 23 ప్రభాతవార్త: మండలంలోని కృష్ణజిమ్మ పురం గ్రామపంచాయతీ బలిజ కండిగ గ్రామంలో సుమారు నాలుగు లక్షల రూపాయల ప్రభుత్వ నిధుల తో నీటి శుద్ధి కర్మాగారం కోసం గదిని నిర్మించారు. మండలంలో ఇప్పటికే శుభ్రమైన నీరు లేక చాలామంది కిడ్నీ వ్యాధి బారిన పడ్డారు . ఇదే మండలానికి చెంది న ఒక దాత నీటి శుద్ధి కర్మాగారాన్ని వితరణ ఇవ్వటానికి ముందుకొచ్చారు దీనినే అదునుగా చేసుకుని కాంట్రాక్టర్ మండలంలో చాలా చోట్ల షెడ్లు నిర్మించి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేసుకున్నాడు. గదులు నిర్మించి కర్మాగారాలు అమర్చి ప్రజలకు శుద్ధి నీరు ఇవ్వడం మరిచాడు. శుద్ధి నీరు ఇవ్వడంలో ఇంత జాప్యం జరుగుతున్న మండల అభివృద్ధి అధికారి తనకి ఏమి సంబంధం లేనట్టు అదే దారిలో మండల అభివృద్ధి కేంద్రానికి ఉదయం వెళుతూ సాయంత్రం తిరిగి వస్తుంటారు దాని వైపు కన్నెత్తి కూడా చూడలేదని శుద్ధి నీటి కోసం పక్కనే ఉన్న పాఠశాల విద్యార్థులు ఎదురుచూస్తున్నారని స్థానికులు మండలాభివృద్ధి అధికారిపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి వెంటనే మండలంలోని అన్ని నీటి శుద్ధి కర్మకారాలను అందుబాటులోకి తెచ్చి ప్రజలకు శుభ్రమైన నీటిని అందించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## మార్కెటింగ్ కమిటి డైరెక్టర్‌ను సత్కరించిన మైనారిటి నాయకులు

తొట్టంబేడు, నవంబర్ 23 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి డైరెక్టర్‌గా మహమ్మద్ షఫీని నియమిం చటం పట్ల మైనారిటి ముస్లింలు హర్షం వ్యక్తం చేసారు.ఆదివారం పంచాయతీరాజ్ అతిధి గృహంలో మైనారిటి నాయకులు అభినందన సభను ఏర్పాటు చేసారు.శ్రీకాళహస్తిలోని మైనారిటీలకు శాసనసభ్యుడు బొజ్జల వెంటకసుధీర్‌రెడ్డి గుర్తింపుకు నిదర్శనం నామినేటెడ్ పోస్టుల్లో మైనారిటీలకు అవకాశం కల్పిస్తున్నారని హర్షం వ్యక్తం చేసారు. ఓ వైపు నామినేటెడ్ పదవులు, మరో వైపు సామాజిక కార్యక్రమాలలోనూ, అభివృద్ధి పథంలో ఈద్‌గాహ్‌లను అభివృద్ధి పరుచుటకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నారని వివరించారు.శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటిలో శ్రీకాళహస్తికి చెందిన యువకుడు షఫీ, అలాగే ఓ మైనారిటి మహిళలకు అవకాశం కల్పించటం మైనారిటిల పట్ల ఎంఎల్‌ఏ గుర్తింపుకు నిదర్శనం అన్నారు.ఈ సందర్భంగా షఫీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మైనారిటి కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలి, టౌన్‌బ్యాంకు చైర్మెన్ ఖాదర్‌బాషా, ఖలీల్‌బాషా, జహీర్‌బాషా, మీర్జా, సిఎస్ మస్తాన్,ఐటిడిఏ ఖాదర్,షఫీ, మహమ్మద్ రఫీ, అల్లాబక్షు, సాజిద్, పూజల్, సొహైల్, అఫ్రిది, ఫకృద్దీన్, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికే పరిమితమైన సచివాలయం

రొంపిచెర్ల, నవంబర్ 23, ప్రభాతవార్త: రొంపిచెర్ల గ్రామ పంచాయతీ లో గ్రామ సచివాలయం ప్రారంభానికే పరిమితం అయింది. గత 5 సంవత్సరాల క్రితం అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రొంపిచెర్ల 3 గ్రామ సచివాలయానికి ప్రభుత్వం నుంచి రూ.40 లక్షల నిధులను మంజూరు చేయించారు. దీంతో అధికారులు టెండర్లు నిర్వహించి పనులు పూర్తి చేశారు. అప్పట్లోనే మంత్రి చేతుల మీదుగానే సచివాలయాన్ని ప్రారంభించారు. అయితే ఐదేళ్ల అవుతున్న ఇంత వరకు ప్రజలకు సేవలు మాత్రం అందడం లేదు. దీంతో బోడిపాటివారి పల్లె, రొంపిచెర్ల గ్రామ పంచాయతీలలో కొంత భాగం గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు తగు చర్యలు తీసుకొని గ్రామ సచివాలయాన్ని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ భూమి దర్జాగా కబ్జా

వి.కోట, నవంబర్ 23 ప్రభాతవార్త



మండంలోని జవునిపల్లి పంచాయతీ చింతలగుంట గ్రామం వద్ద ప్రభుత్వ వాగు పొరంబోకు భూమిని కొందరు కబ్జా చేసి గృహ నిర్మాణాలు చేపట్టారు. ఆక్రమిత భూమిలో పునాదులు వేశారు. ప్రభుత్వ భూములను రక్షించాల్సి న అధికారులు ఈ వ్యవ హారాల్లో పట్టి ంచుకోవడం లేదనే ఆరోపణలు వస్తు న్నాయి. ఎవరి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమికి కబ్జా చేసిన వారిపై అధికార యంత్రాంగం చర్యలుచేపట్టాలనిస్థానికప్రజలుకోరుతున్నారు.ప్రభుత్వభూముల్నిఅధికారులు పరిరక్షించాలని పేర్కొన్నారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాలు

వి.కోట, నవంబర్ 23 ప్రభాతవార్త



స్థానిక శ్రీ సత్యసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పూర్వవిద్యార్థులు, సాయి భక్తుల అధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది. విశ్రాంత ఎంఇఒ ఆర్ముగం మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి సేవా కార్యక్రమాలు

## వికలాంగుల శిబిరానికి తరలివచ్చిన దివ్యాంగులు

సదుం, నవంబర్ 23 ప్రభాతవార్త



సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సదుం జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవసరాల వృద్ధులు, వికలాంగుల గుర్తింపు శిబిరం నిర్వహించారు.ఈ శిబిరానికి పుంగనూరు నియోజకవర్గ ప్రజలు తరలి వచ్చినారు. పలమనేరు ఆర్డిఓ భవాని మాట్లాడుతూ పుంగనూరు మున్సిపాలిటీ రూరల్ పరిధిలోని చౌడేపల్లి, సోమల, సదుం, పులిచెర్ల, రొంపిచర్ల, మండలాల్లోని వికలాంగులు, వృద్ధులు ప్రత్యేక అవసరాల గలవారు తరలి వచ్చినారు. శిబిరానికి వచ్చి వారికి అవసరమైన సంబంధిత వైద్యులచే పరీక్షలు నిర్వహించి, అవసరమైన పరికరాలను నమోదు కు రిజిస్ట్రేషన్ చేశారు. త్రాగునీరు, భోజనం, వైద్య సదుపాయం వంటి ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రమీల, ఎంపీడీవో రాధా రాణి,డిప్యూటీ ఎంపీడీవో నాగరాజ, ఎంఈఓ దామోదరం, ఈవో చలపతి, ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం, పి. హెచ్. సి. వైద్యాధికారి చరణ్ , సూపర్వైజర్లు నీలకంఠ, బీసీ, ఎస్సీ సంక్షేమ హాస్టల్ వార్డెన్లు, అధికారులు,తెలుగు దేశం పార్టీ నాయకులు రెడ్డి ప్రసాద్ రెడ్డి, గౌతంరెడ్డి, అమర్నాథ్ గౌడ్, కృష్ణయ్య, రామచంద్ర ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట, కళ్యాణోత్సవం

సదుం, నవంబర్ 23 ప్రభాతవార్త



మండల పరిధిలోని గొంగివారిపల్లి పంచాయతీ రాజీవ్ నగర్ లో ఇటీవల కొత్తగా నిర్మించిన శ్రీ సీతా రామస్వామి వారి దేవస్థానంలో ఆదివారం స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి 10 గంటల మధ్య నాడిసంధానం, కళా హోమం నిర్వహించి విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట చేశారు. అనంతరం మహా కుంభాభిషేకం నిర్వహించి స్వామివారిని విశేషంగా అలంకరించారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 12 నుంచి సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదానం జరిపించారు. ఈ కార్యక్రమం భాస్కర్ స్వామి ఆధ్వర్యంలో గ్రామస్థులు జరిపించారు.

## 50 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల సమావేశం

సదుం, నవంబర్ 23 ప్రభాతవార్త



సాధారణంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం పదేళ్ల లేదా 20 ఏళ్ల తర్వాత విద్యార్థులు జరుపుకోవడం ఆనవాయితీ .అయితే సదుంలో ఆదివారం జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఒక విశేషంగా జరిగింది. కారణమేమంటే 1974.75 సంవత్సరపు సదుం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు సదుం కల్లూరు రోడ్డులోని ఒక కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. వీరంతా ఇప్పటికే ఉద్యోగాలు చేసి పదవి విరమణ పొంది దాదాపు 60 సంవత్సరాలు వయసు దాటిన వారు. వీరు ఈ విధంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకోవడం చాలామంది విశేషంగా చెప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు పలువురు గురువుల్ని సన్మానించారు. అదేవిధంగా ఒకరికి ఒకరు పరిచయం చేసుకొని వారి వారి కుటుంబ విశేషాలను తెలియపరుచుకున్నారు. అనంతరం వారి పిల్లలు పెద్దలతో కలిసి ఆటపాటలు నిర్వహించారు.

## కడ కార్యాలయం వద్ద క్యాంటీన్ ప్రారంభం

కుప్పం, నవంబర్ 23 ప్రభాతవార్త



వివిధ అవసరాల కోసం కుప్పంలోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయం వద్దకు వచ్చే ప్రజల సౌకర్యార్థం కడ కార్యాలయం పక్కన నూతనంగా క్యాంటీన్‌ను ఏర్పాటుచేశారు. ఈక్యాంటీన్‌ను ఆదివారం ప్రభుత్వ విప్, కడ పిఎసి చైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, కడ పి.డి. వికాస్ మర్మత్ ప్రారంభించారు. కార్యక్రమంలో రెస్కో చైర్మన్ ప్రతాప్‌కుమార్, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, కౌన్సిలర్ జిమ్‌దాము, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాలు

కుప్పం, నవంబర్ 23 ప్రభాతవార్త



భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలను కుప్పంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నగర సంకీర్తన నిర్వహించారు. అనంతరం అన్న దానం జరిపారు. కనమనపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పేదలకు దుప్పట్లు, ఆహార దినుసులు అందించారు. కార్యక్రమంలో పికెఎం ఉడా చైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, డా॥ కార్తీక్, డా॥ మౌలిక, డా॥ విష్ణుప్రియ, ప్రొఫెసర్ శ్రీనివాసకుమార్, ఆర్ఎస్ఎస్ సేవాదళ్ అనంత్, కన్వీనర్ నాగేంద్రకుమార్, సమన్వయకర్త హనుమంతరావు,ఆచార్య యశోద పాల్గొన్నారు.

## ఎస్టీయు నూతన కార్యవర్గం ఎన్నిక

శాంతిపురం, నవంబర్ 23 ప్రభాతవార్త



రాష్ట్రఉపాధ్యాయ సంఘం (ఎస్టీయు) మండల నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు మోహన్ యాదవ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఎస్టీయు అధ్యక్షుడిగా రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా ఉమాపతి, వీరభద్ర, కోశాధికారిగా చంద్రశేఖర్‌నాయుడు, సహాధ్యక్షులుగా భాస్కర్, రత్నారెడ్డి, ఉపాధ్యక్షులుగా అశోక్, రవళి, భానుచంద్ర, మనోహర్ . మహిళా కార్యదర్శిగా భార్గవాంజలి ఎన్నికయ్యారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకు నూతన కార్యవర్గం పనిచేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్టీయు నేతలు రవి, వెంకటకుమార్, గణేష్, సునీల్, నవీన్, ఆనంద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిపురంలో శ్రీసత్యసాయి జయంతి

శాంతిపురం, నవంబర్ 23 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో స్థానిక మండల సచివాలయం వద్ద భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సాయిబాబా చిత్రపటానికి పూజలు చేశారు. బాబా చేసిన సేవా కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ప్రకాష్‌బాబు, నంజుండరావు, కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## దేశాభివృద్ధికి పాఠశాల విద్యే ప్రధానం

– మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం



చిత్తూరురూరల్, నవంబరు 23 ప్రభాతవార్త: దేశాభివృద్ధికి పాఠశాల విద్యే ప్రధానమని, విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందించడం భవిష్యత్తు భారత నిర్మాణానికి కీలకమని మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. ఆదివారం ఆర్‌కె ఇంటర్నేషనల్ స్కూల్‌లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు శాస్త్రీయ ప్రదర్శనలతో అందరినీ అకట్టుకోగా, ప్రభుత్వ పాఠశాల నుంచి చారాల జడ్పీహైస్కూల్ మొదటి బహుమతి, మంగళపల్లి రెండవబహుమతి, కెటిపల్లి మూడవబహుమతి, ప్రైవేట్ పాఠశాల విభాగంలో మంగళ విద్యాలయం మొదటిబహుమతి, రెయిన్‌బో, అమరరాజ విద్యాలయం ద్వితీయబహుమతి, కుప్పం పబ్లిక్ స్కూల్ మూడవబహుమతి పొందినట్లు జెవివి జిల్లా అధ్యక్షుడు హెచ్ అరుణశివప్రసాద్ పేర్కొన్నారు. కాగా ఈ పాఠశాలల నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రభుత్వ పాఠశాలల నుండి చారాల జడ్పీహైస్కూల్, ప్రైవేట్ పాఠశాలల నుంచి పూతలపట్టు మండలం మంగళ విద్యాలయంను ఎంపిక చేసారు. కాగా ఈ కార్యక్రమానికి ఆర్‌కె ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం కవీంద్ర, కోమలరవీంద్ర, జెవివి జిల్లా ఉపాధ్యక్షురాలు జయంతి, జిల్లాఅధ్యక్షులు హెచ్ అరుణశివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు, నగర అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి యుగంధర్‌బాబు, చిత్తూరు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, సుదర్శనాచారి, పలమనేరుబాలాజీ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రమణ, నేచర్ మురళీ హాజరై విద్యార్థులనుఅభినందిస్తూ, రాష్ట్రస్థాయిలో మరిన్ని విజయాలను సాధించాలని ఆశాభావం వ్యక్తం చేసారు.

## తేదేపాలోనే బిసిలకు ప్రాధాన్యత : చైర్మన్ నాగేశ్వర్‌నాయుడు

చౌడేపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీలోనే బిసీలకు ప్రాధాన్యత వుంటుందని రాష్ట్ర పాల ఏకిల ఛేర్మన్, సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు నాగేశ్వర్‌నాయుడు అన్నారు. మండలంలోని కాగతి, కాటిపేరి, పుదిపట్ల, లద్దిగం, చింతమాకులపల్లి, కొండయ్యగారిపల్లిల్లో పంచాయతీల కమిటీలను ఎన్నుకొనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బిసి సంక్షేమం కోసం రూ. 15వేల కోట్లను వెచ్చించి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ప్రారంభించిన తేదేపా కేవలం బిసీల అభ్యున్నతికే అన్నారు. గతంలో పనిముట్లనందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారని గుర్తు చేసారు. కూటమి ప్రభుత్వంలో అమలు చేస్తున్న సూపర్‌సిక్స్ పథకాలు సూపర్‌హిట్ అయ్యాయన్నారు. నూతనంగా బాధ్యతలు చేపడుతున్న కమిటీలు ప్రభుత్వమందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి అవగాహన కల్పించాలన్నారు. అంతే కాకుండా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తేదేపా విజయబావుటా ఎగరేసేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. తేదేపా మండలాధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి), సింగిల్‌విండో అధ్యక్షుడు హరిప్రసాద్‌రాయల్, పుంగనూరు మాజీ ఎమ్మెల్యే బగ్గిడిగోపాల్, సీనియర్ నాయకుడు మాదిరాజు లక్ష్మణరాజు(పతిరాజు), యువనేత మాదిరాజు ప్రదీప్‌రాజు, బోయకొండ సుబ్బు, శ్రీధర్‌రాజు(గిరి), పూల చంద్రమౌళి, ఆవుల రామచంద్రయ్య, ఆయా పంచాయతీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

– కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, నవంబర్ 23 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను పరిష్కరించడానికి సోమవారం ఉదయం 9.30 గంటల నుండి కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు అందరు పాల్గొంటారని, ప్రజలు తమ సమస్యలను ఈ కార్యక్రమంలో నేరుగా తీసుకువచ్చి తనకు సమర్పిస్తే ఆ సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. అలాగే నియోజకవర్గ కేంద్రం, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరై ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించి వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

## పుంగనూరులో ఆర్ఎస్ఎస్ గృహ సంపర్కం కార్యక్రమం

పుంగనూరు రూరల్, నవంబర్ 23 ప్రభాతవార్త



పట్టణంలో ఆదివారం ఆర్ఎస్ఎస్ గృహ సంపర్క కార్యక్రమం నిర్వహించింది. ఆర్ఎస్ఎస్ ప్రస్థానం వందేళ్ల పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆర్ఎస్ఎస్ సభ్యులు త్రిమూర్తులు రెడ్డి, చంద్ర, రాజు, విజయ్, శంకర్, కుమార్ తదితరులు పాల్గొని ప్రతి ఇంటిని సందర్శించి సంస్థ లక్ష్యాలు, సేవా కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానికులు అభినందిస్తూ సమాజ సేవలో ఆర్ఎస్ఎస్ చేస్తున్న పనులను ప్రశంసించారు.

## 24వ వార్డులో టిడిపి ఏకగ్రీవం

పుంగనూరు నవంబర్ 23 ప్రభాతవార్త



పట్టణంలోని 24వ వార్డులో టిడిపి వార్డు కమిటీ ఎన్నికలు విశ్రాంత డీఎస్పీ, టిడిపి సీనియర్ నాయకుడు సుకుమార్ బాబు ఆధ్వర్యంలో శాంతియుతంగా జరిగాయి. టిడిపి అబ్జర్వర్ సమక్షంలో ధర్మతేజను వార్డు అధ్యక్షుడిగా, అంజనప్పను వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వాల్మీకి వర్గాలకు చెందిన కార్యకర్తలు ఏకగ్రీవ తీర్మానాలకు మద్దతు తెలిపారు. మైనార్టీ తరపున అఫ్రోజ్ మాట్లాడుతూ సుకుమార్ బాబు నాయకత్వం కోసం మైనార్టీ సోదరులంతా కృషి చేస్తామని తెలిపారు. 24వ వార్డులో టిడిపి బలోపేతానికి కమిటీ సభ్యుల ఏకగ్రీవ నిర్ణయం పార్టీకి బలం చేకూరుస్తుందని నాయకులు పేర్కొన్నారు.

## అర్ధగిరిని దర్శించుకున్న ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ

తవణంపల్లె, నవంబర్ 23 ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేమైన అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామి ఆలయాని న్ ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ జి.శ్రీనివాసులు ఆది వారం తన అనుచరులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ ఇ.మునిశేఖర్, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి ఆలయ మండపంలో అర్చకులు ఆశీర్వచనం చేయగా ఈఓ మునిశేఖర్ స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## గోసంరక్షణ ట్రస్ట్‌కు లక్ష విరాళం

కాణిపాకం, నవంబర్ 23 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థా నంలో అమలవుతున్న గోసంరక్షణ ట్రస్ట్‌కు ఓ భక్తుడు లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. గుంటూ రుకు చెందిన భాస్కర్ అనే భక్తుడు 1,00,020 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని దాతలు ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడులకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## గంగమ్మకు పాడి ఆవు వితరణ

బోయకొండ(చౌడేపల్లి), నవంబర్ 23 ప్రభాతవార్త



శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ గోశాలకు పాడి ఆవును వితరణగా అందించాడు. మండలంలోని చారాల పం చాయతీ పంజానివారిపల్లికి చెందిన బాబునా యుడు, మనెమ్మలు పాడి ఆవును గోశాల అధికారి సురేం ద్రరెడ్డికి బహూకరించారు.ఓదులపేటరెడ్డిప్రసాద్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

– కడ పి.డి. వికాస్ మర్మత్

కుప్పం, నవంబర్ 23 ప్రభాతవార్త

నియోజకవర్గ స్థాయిలో కుప్పంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నేడు సోమవారం అనివార్య కారణాలతో రద్దు చేసినట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

# బిసీలకు చెవిలో పువ్వు

– సబ్సిడీ రుణాల పేరిట బిసీలను మోసం చేసిన ప్రభుత్వం
– అభ్యర్థులకు ఆశ చూపి ఆపై పట్టించుకోని పరిస్థితి
– మెగా చెక్కులు సైతం ఇచ్చి బిసీలను బురిడీ కొట్టించిన వైనం

చిత్తూరు, నవంబర్ 23 ప్రభాతవార్త: రాష్ట్రంలో అధికారంలో వున్న కూటమి ప్రభుత్వం సబ్సిడీ రుణాలు పేరిట మరోసారి వెనుకబడిన తరగతుల వారిని బకరాలను చేసింది. రాష్ట్రంలో గతంలో ఐదేళ్ళ పాటు అధికారంలో వున్న వైకాపా ప్రభుత్వం బిసీలను విస్మరించిందని, తాము అధికారంలోకి వస్తే బిసీలకు స్వర్ణయుగమేనని ఎన్నికల ముందు కల్లిబొల్లి మాటలు చెప్పి ఊదరగొట్టిన ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం తన అసలు రూపం మరోసారి బహిర్గతపరచింది. రాష్ట్రంలో గతంలో అధికారంలో వున్న వైకాపా ప్రభుత్వం బిసీలకు బిసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయడం సాధ్యం కాదని స్పష్టం చేసి బిసీలకు ఇతర సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేసింది. రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం బిసీ కార్పొరేషన్ ద్వారా బిసీలకు సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తామని ప్రకటించి వారి నుండి దరఖాస్తులు ఆహ్వానించి, రుణం కోసం దరఖాస్తు చేసుకున్న బిసీల దరఖాస్తులు వడపోసి ఇంటర్వ్యూలు నిర్వహించి, బ్యాంకర్లతో కలిసి లబ్దిదారుల జాబితాను సిద్ధం చేసి, జిల్లా స్థాయి బహిరంగ వేదికలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు లబ్దిదారులకు మెగా చెక్కును సైతం అందజేసి, ఆపై బ్యాంకులో రుణం మంజూరు సమయానికి బ్రేక్ వేసి కూటమి ప్రభుత్వం బిసీలను మరింత నమ్మకద్రోహానికి పాల్పడింది. బిసీ సబ్సిడీ రుణాల కోసం ఎంపికైన లబ్దిదారులు ఇటు అధికారులు, బ్యాంకుల చుట్టూ ఏడు నెలలుగా ప్రదిక్షిణలు చేస్తున్నప్పటికీ వారికి ఇటు అధికారులు, అటు బ్యాంకర్లు ఎలాంటి సమాధానం చెప్పక పోవడంతో లబ్దిదారులు మరింత కృంగి కృశించిపోతున్నారు.

సాధారణంగా సబ్సిడీ రుణాల మంజూరుకు సంబంధించి అధికారులు, బ్యాంకర్లు కలిసి లబ్దిదారులను ఎంపిక చేస్తారు. వారికి బ్యాంకులు సబ్సిడీ రుణం మంజూరు చేస్తాయి. ఆపై ప్రభుత్వం బ్యాంకులకు సబ్సిడీ మొత్తంను జమ చేస్తోంది. మరోవైపు లబ్దిదారులు బ్యాంకు నుండి తాను పొందిన రుణంకు సంబంధించి నెలవారీ కంతులు కట్టడం అనవాయితీ. అయితే ఈ సారి బ్యాంకులు బిసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల గ్రౌండింగ్‌కు మోకాలడ్డుతున్నాయి. ప్రభుత్వం తన మార్గదర్శకాల్లో బిసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల మంజూరుకు సంబంధించి బ్యాంకులకు అడ్వాన్స్ సబ్సిడీ జమ చేస్తామని, ఆపై లబ్దిదారుడికి సబ్సిడీ రుణంను బ్యాంకులు అందించాలని పేర్కొంది. ఈ మేరకు బ్యాంకర్లు ప్రభుత్వం నుండి అడ్వాన్స్‌డ్ సబ్సిడీ బ్యాంకులకు జమ అయితే ఆపై రుణం గ్రౌండింగ్‌ను పరిశీలిస్తామని పేర్కొంటుండటంతో జిల్లాలోని బ్యాంకులు ఇప్పటి వరకు ఒక్క బిసీ సబ్సిడీ రుణ యూనిట్‌ను గ్రౌండింగ్ చేయని పరిస్థితి ఎదుర్కొంటోంది. ఈ ఏడాది మార్చి నెలలో బిసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం అర్హులైన వారి నుండి దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ మేరకు మార్చి నెలలోనే నగరం, పట్టణ ప్రాంతాల్లో అయితే మున్సిపల్ కార్యాలయాలు, మండలాల పరిధిలో ఎంపిడిఓ కార్యాలయాల్లో అధికారులు, బ్యాంకర్లు కలిసి దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేసింది. ఆపై జిల్లా కేంద్రం చిత్తూరులో ఏప్రిల్ 11వ తేదీ జరిగిన బాబు జగ్జీవన్‌రామ్ జయంతి పురస్కరించుకుని జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు 535 మంది లబ్దిదారులందరికీ కలిపి రూ.11.58 కోట్ల మెగా చెక్కును పంపిణీ చేశారు. బిసీ సబ్సిడీ రుణాలకు సంబంధించి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి మెగా చెక్కును అందజేయడంతో లబ్దిదారులు అప్పుడే సబ్సిడీ రుణం మంజూరు అయ్యిందని సంబరపడ్డారు. లబ్దిదారులకు మెగా చెక్కులు పంపిణీ చేయడంతో ఇక వారం రోజుల్లో బ్యాంకులు బిసీ సబ్సిడీ రుణాలను మంజూరు ప్రక్రియకు శ్రీకారం చుడుతుందని ఆశలు పెట్టుకున్నారు. బ్యాంకుల నుండి నెలల తరబడి బిసీ సబ్సిడీ రుణం మంజూరుకు సంబంధించి పిలుపు రాకపోవడంతో లబ్దిదారులు బ్యాంకుల చుట్టూ ప్రదిక్షిణలు చేయడం ప్రారంభించారు. బ్యాంకులు ప్రభుత్వం నుండి సబ్సిడీ రుణాలకు సంబంధించి తమకు ఎలాంటి సమాచారం లేదని, దీనిపై ప్రభుత్వం నుండి సబ్సిడీ రుణాలపై ఏదైనా సమాచారం వస్తే అప్పుడు చూస్తామని చెప్పి పంపుతున్నారు. ఈ మేరకు లబ్దిదారులు ఎంపిడిఓ కార్యాలయాల చుట్టూ ప్రదిక్షిణలు చేస్తున్నప్పటికీ తమకు ఈ వ్యవహారంలో సంబంధం లేదని బిసీ కార్పొరేషన్ అధికారులను వెళ్ళి కలవాలని సమస్యను వారిపై నెట్టివేస్తున్నారు. అయితే ఈ విషయంపై బిసీ కార్పొరేషన్ అధికారులు స్పందించడం లేదు. ప్రభుత్వం ఈ విషయంను పరిశీలించి ఇప్పటికైనా బిసీ సబ్సిడీ రుణాల మంజూరుకు తగు చర్యలు తీసుకోవాలని లబ్దిదారులు కోరుతున్నారు. అలా కాకుంటే బిసీ సబ్సిడీ రుణాలు ఈ ఏడాది ఇవ్వడం లేదని స్పష్టంగా ప్రభుత్వం ప్రకటిస్తే తాము బ్యాంకుల చుట్టూ ప్రదిక్షణలు చేయడం వుండదని లబ్దిదారులు పేర్కొంటున్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించుకుందాం : కేంద్ర మాజీమంత్రి చింతా మోహన్



కోట, నవంబర్ 23 ప్రభాతవార్త: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రక్షించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర మాజీమంత్రి డాక్టర్ చింతా మోహన్ పిలుపునిచ్చారు. ఆదివారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కోటలోని జెఎసి, మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం, బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ముందుగా కోటలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం సభా ప్రాంగణం నుంచి వందలాది మంది ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా సభలో చింతా మోహన్ మాట్లాడుతూ రాజ్యాధికారం కోసం బహుజనులంతా కలిసి ఉండాలన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన నేడు దేశ వ్యాప్తంగా వివిధ ఉద్యోగులు అత్యున్నత స్థాయిలో ఉన్నారని చెప్పారు. ఈ సమావేశంలో మాజీ ఐఎఎస్ విజయకుమార్, రేంజర్ రాజేష్, రాష్ట్ర ఐక్యవేదిక కన్వీనర్ మీజూరు మాధవ్, డాక్టర్ సుందరం తదితరులు పాల్గొన్నారు.

**సభ విజయవంతంపై హర్షం:**

కోటలో జరిగిన భారీ బహిరంగ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన బహుజనులకు రాష్ట్ర ఐక్యవేదిక కన్వీనర్ మీజూరు మాధవ్ హర్షం వ్యక్తం చేశారు. సభ విజయవంతమైనందుకు నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# గూడూరు డివిజన్

## వంశీకృష్ణకు అభినందన తెలిపిన కృష్ణయ్య



వెంకటగిరి, నవంబర్ 23 ప్రభాతవార్త: వెంకటగిరికి బెంగళూరు లోకాయుక్త కమిషనర్ డాక్టర్ కోనా వంశీకృష్ణ వెంకటగిరిలో ఉన్నటువంటి ఆయన స్వగృహం నకు వచ్చిన సందర్భంగా జనసేన నేత తోట కృష్ణయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. లోకాయుక్త కమిషనర్ వంశీకృష్ణతో పలు విషయాలు చర్చించారు. ఆయన వెంకటగిరికి రావడం ఆయనకు చాలా సంతోషం అని చెప్పినట్లు తెలిపారు.

## వైసీపీ కోటి సంతకాల సేకరణ



కోట, నవంబర్ 23 ప్రభాతవార్త: కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామంలో ఆదివారం వైసీపీ నాయకులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వైసీపీ యువ నాయకుడు నేదురుమల్లి హరీష్‌చంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఆయన అనుచరులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నేదురుమల్లి హరీష్‌రెడ్డి అనుచరులు మద్దెల రమేష్, రవికిరణ్, హరీష్, శ్రీనివాసులు, కృష్ణ, హరికృష్ణ, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు



ఓజిలి, నవంబర్ 23 ప్రభాతవార్త: మండలంలోని పరిషత్ కార్యాలయంలో ఆదివారం భగవాన్ శ్రీసత్యసాయిబాబా శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ నారాయణరెడ్డి, తహశీల్దార్ పద్మావతి, మండల ప్రత్యేక అధికారి సురేష్, మాజీ ఎంపిటిసి పాడి వెంకటసుబ్బయ్య తదితరులు సత్య సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సత్యసాయిబాబా జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహించడం సంతోషకరమని పలువురు కొనియాడారు.

## పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను మార్పు చేయండి!

గూడూరు, నవంబర్ 23 ప్రభాతవార్త : పదో తరగతి పరీక్షల షెడ్యుల్‌ను మార్పు చేయాలని, ముస్లిం మైనారిటీలకు యాభై సంవత్సరాలకే పెన్షన్ హామీని అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూమ్ మైనారిటీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం గూడూరు దర్గా వీధిలోని వైసీపీ మైనారిటీ కార్యాలయం నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూమ్, ముస్లిం మైనారిటీ నాయకులు పత్రికా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ ఏడాది ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్షల షెడ్యూల్ రంజాన్ మాసంలో ఉండడంతో ముస్లిం మైనార్టీ విద్యార్థులు ఉపవాస దీక్షలు ఆచరించనున్న కారణంతో వారు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అందువల్ల రంజాన్ మాసం అనంతరం నిర్వహించే విధంగా ప్రభుత్వం వెసులుబాటు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మొహమ్మద్ మగ్దూమ్ మొహిద్దీన్, సయ్యద్ సలీం,మస్తాన్, యస్దాని, జమీర్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్య సాయి బాబాకి పూజలు



గూడూరు, నవంబర్ 23 ప్రభాతవార్త : సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా గూడూరు పట్టణంలోని కుమ్మరి వీది లోఉన్న శ్రీ సత్య సాయి ప్రేమ సుధా మందిరం నందు సత్యసాయిబాబా వారికి ప్రత్యేక అలంకరణ విశేష పూజలు నిర్వహించారు. అనంతరం నగరోత్సవం సాయి సత్య వ్రతం ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సురేష్, ఎస్.ఎల్. ఎన్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదికచే సైన్స్ సంబరాలు



చిల్లకూరు, నవంబర్ 23 ప్రభాతవార్త: మండలం సైన్స్ సంబరాలు 2025 వేడుకల్లో భాగంగా జన విజ్ఞాన వేదిక ఈరోజు జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ సెర్చ్ పోటీని నిర్వహించారు. లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ అత్యుత్తమ ప్రదర్శనను ప్రదర్శించి జిల్లా స్థాయిలో రెండవ స్థానాన్ని పొందింది. పాఠశాల యాజమాన్యం ఈ అద్భుతమైన విజయం పట్ల గర్వంగా ఉంది, విద్యార్థులు చూపిన కృషి, శాస్త్రీయ ఉత్సాహాన్ని అభినందిస్తోంది. కరస్పాండెంట్ బుస్సా రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి విజేతలను అభినందించారు. చరణ్ (10వ తరగతి) హర్ష (9వ తరగతి) వినీల్ కుమార్ (8వ తరగతి) అతను వారి అంకితభావాన్ని ప్రశంసించారు. సైన్స్ రంగంలో రాణించడాన్ని కొనసాగించామని వారిని ప్రోత్సహించారు.

## శ్రీసత్యసాయి శతజయంతి వేడుకలు



సూళ్లూరుపేట, నవంబర్ 23 ప్రభాతవార: కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు శ్రీసత్య సాయి బాబా జయంతి వేడుకలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడంతో సూళ్లూరుపేటలోని అధికార యంత్రాంగం ఆదివారం సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కిరణ్మయి మాట్లాడుతూ సమాజ సేవ కోసం పరితపించిన శ్రీ సత్యసాయిబాబా ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ ఆయన చేసిన ప్రవచనాలను స్ఫూర్తిగా తీసుకుని పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గోపీనాథ్‌రెడ్డి, ఎంపిడిఓ మురళీ, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసులు, ఆర్డీఓ కార్యాలయ ఏఓ కె.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు ఎమ్మెల్యే రామకృష్ణ ఆధ్వర్యంలో...**

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక

బాలాయపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త: మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 24వ తేదీ సోమవారం ఎమ్మెల్యే కులుగొండ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రజల ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహిస్తారు అని మండల టిడిపి అధ్యక్షులు రాయి సత్యం నాయుడు తెలిపారు. సమస్యలపై ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకు వినతి పత్రాలు అందిస్తే పరిష్కరిస్తారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి జనసేన పార్టీ నాయకులు కూడా పాల్గొనాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉదయం నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రజల నుండి ఎమ్మెల్యే వినతిపత్రాలు స్వీకరిస్తారని చెప్పారు.

## శ్రీసత్య సాయి బాబా శతజయంతి వేడుకలు



శ్రీసిటీ (తడ), నవంబర్ 23 ప్రభాతవార్త: శ్రీ భగవాన్ సత్యసాయి బాబా జయంతిని రాష్ట్ర పండుగగా రాష్ట్రం ప్రభుత్వం ప్రకటించింది ఆదివారం భగవాన్ శ్రీసత్య సాయి బాబా శత జయంతి వేడుకలు తడ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో శేఖర్ నాయక్ ఘనంగా నిర్వహించారు సత్య సాయి బాబా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. బాబా సేవలు స్మరించుకున్నారు బాబా సందేశాలు కోట్లాదిమంది భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేదలకు ఉచిత విద్య, వైద్య సేవలతో పాటు అనేక సేవా కార్యక్రమాలు అందించారని ఎంపీడీవో శేఖర్ నాయక్ పేర్కొన్నారు వీఆర్వో చలపతి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ఎంపీ మాజీ ఎమ్మెల్యే



శ్రీసిటీ (తడ), నవంబర్ 23 ప్రభాతవార్త: మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తడ సర్పంచ్ కెలవి ఆర్ముగం కుమారుడు కమలేష్, దేదీప్య వివాహ వేడుకలు తిరుమల తిరుపతి దేవస్థానం నందుగల ఆర్యవైశ్య సమాజం మండపం నందు ఘనంగా నిర్వహించారు వివాహ వేడుకల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఘనంగా సత్య సాయి జన్మదిన వేడుకలు



వెంకటగిరి, నవంబర్ 23ప్రభాతవార్త: రాజా వీధిలో వెలసిన భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి మందిరములో సత్య సాయి బాబా వారి శత వర్ష జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వెంకటగిరి సంస్థానాధీశులు డాక్టర్ వెలుగోటి భాస్కర సాయికృష్ణ యాచేంద్ర, యువరాజ సర్వజ్ఞ కుమార యాచేంద్ర, సత్యప్రసాద్ యాచేంద్ర విచ్చేయగా, తహసిల్దార్ సుంకర వెంకట నరసింహారావు పాల్గొన్నారు. ఇంజనీరింగ్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ రాజగోపాల్ ఆధ్యాత్మిక ప్రవచనం బాబావారు చూపిన ప్రేమ, శాంతి, సత్యం, సేవ సర్వమత సౌభ్రాతత్వం గురించి ఆధ్యాత్మిక ప్రవచనం వివరించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవాసమితి కన్వీనర్ శ్రీ రాంమోహన్ రావు, సభ్యులు నాగరాజారావు, కుమార్, బాలవికాస్ గురువులు లీలమ్మ, సుంకర రవికుమార్ ,మీనా కుమారి, ఇతర భక్తులు, బాల వికాస్ బాల బాలికలు పాల్గొన్నారు.

## చెరువులో పడి మహిళ మృతి!



బాలాయపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త: మండలంలోని చుట్టి గ్రామానికి చెందిన ఆవుల సుబ్బమ్మ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సుబ్బమ్మ పేడ గిన్నెను చెరువు వద్దకు తీసుకెళ్లి శుభ్రం చేసేందుకు దిగగా ప్రమాదవశాత్తు లోపల పడి మృతి చెందింది. సుబ్బమ్మ మృతితో చుట్టి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి చెరువులో పడి మృతి చెందిన సుబ్బమ్మ ఇంటికి వెళ్లి తహసిల్దార్ విజయలక్ష్మి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు రాయి సత్యం నాయుడు, సాగునీటి సంఘం అధ్యక్షుడు రాయ మస్తాన్ నాయుడు పరామర్శించారు. సుబ్బమ్మ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం మండల పార్టీ అధ్యక్షులు రాయి సత్యమనాయుడు తెలిపారు. సుబ్బమ్మ మృతి బాధ కలిగించిందని తెలిపారు. సుబ్బమ్మ మృతి చెందిన విషయాన్ని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దృష్టికి తీసుకొని వెళ్లినట్లు రాయి మస్తాన్ నాయుడు చెప్పారు.

## టిడిపి నేతకు జన్మదిన వేడుకలు



వాకాడు, నవంబర్ 23 ప్రభాతవార్త: మాజీ ఏఎంసి చైర్పర్సన్, టిడిపి రాష్ట్ర సీనియర్ నాయకులు పాపా రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలును అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం వాకాడు మండలం గొల్లపాలెం గ్రామంలోని పాపారెడ్డి నివాసంలో వాకాడు, కోట, చిట్టమూరు, గూడూరు, చిల్లకూరు మండలాలు నుండి పార్టీ నాయకులు, టిడిపి అభిమాన శ్రేణులు, బంధు మిత్రులు జన్మదిన శుభాకాంక్షలు పాపారెడ్డికి తెలిపారు. టిడిపి నాయకుడు చరణ్‌రెడ్డి, అజిత్ కుమార్ రెడ్డి, నందగోపాల్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యురాలు ప్రమీల, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు సునీత, దయాకర్, బుజ్జి గేంద్ర రావు, రామలింగారెడ్డి, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్‌కుమార్ ఆదివారం పాపారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డికి ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారని.

## ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో ఎన్‌సీసీ దినోత్సవం



కోట, నవంబర్ 23 ప్రభాతవార్త: మండలంలోని విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో ఆదివారం 78వ ఎన్‌సిసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో చివరి ఆదివారం జరుపుకునే ఎన్‌సీసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని నావల్, ఆర్మీ వింగ్స్‌కు చెందిన క్యాడెట్లు కళాశాల మైదానంలో సమావేశం నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి 10(ఎ) నావల్ యూనిట్ ఎన్‌సీసీ ఎఎన్ఎ సబ్ లెఫ్టినెంట్ డాక్టర్ వి.మల్లికార్జునరెడ్డితో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు నావల్ వింగ్‌కు చెందిన సీడీటీ ఎస్.హరికృష్ణ, ఆర్మీ వింగ్‌కు చెందిన సీడీటీ మనోహార్ కాంటిజెంట్ కమాండర్లుగా వ్యవహరించారు. కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి ఎన్‌సీసీ జెండాను ఎగురవేయగా, క్యాడెట్లు జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం డైరెక్టర్ విజయ కుమార్‌రెడ్డి, ఎఎన్ఓ సబ్ లెఫ్టినెంట్ డాక్టర్ వి.మల్లికార్జునరెడ్డిలు ఎన్‌సీసీ క్రమశిక్షణ, నాయకత్వం, సేవాభావం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా నావల్ వింగ్ క్యాడెట్లు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. నావల్ వింగ్‌కు చెందిన శ్రుతి, వెంకట్, లహరి, ఎం.సుప్రియ, సివిత్‌రెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు.

## అపోహలు వీడి రక్తదానం చేయాలి



కోట, నవంబర్ 23 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల్లో యువత రక్తదానంపై ఉన్న అపోహలను వీడి ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని వైసీపీ నాయకులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఆదివారం కోట మండలం చెందోడు గ్రామంలో దివంగత విద్యాప్రదాత ముప్పవరపు వెంకటేశ్వర రావు, ఆయన సతీమణి ఆదిలక్ష్మిల జ్ఞాపకార్థం ఎంవి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని దువ్వూరు శ్రీనివాసులురెడ్డి ప్రారంభించారు. అనంతరం శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రక్తదాన శిబిరాల్లో యువత పాల్గొని రక్తదానం చేయాలని కోరారు. అనంతరం గూడూరుకు చెందిన మేడి పల్స్ రక్తనిధి కేంద్రం ద్వారా పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి రక్తం సేకరించారు. రక్తదాతలకు ఎంవి రావు ఫౌండేషన్ నిర్వాహకులు మేడి పల్స్ రక్తనిధి కేంద్రం నిర్వాహకులు పండ్లు, శీతల పానీయం, సర్టిఫికెట్‌తో పాటు ఒక ఫ్లాస్కోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడి పల్స్ రక్తనిధి కేంద్రం ఇన్‌ఛార్జ్ సురేష్, ఎంవి రావు ఫౌండేషన్ నిర్వాహకులు ముప్పవరపు లీలామోహన్‌కృష్ణ, ఎం.విజయలక్ష్మి, ఎం.ధరణి, చంద్రగిరి గోపీ, బాలు మెడికల్స్ టెక్నీషియన్లు, రక్తదాతలు పాల్గొన్నారు.

## నారావారి ఆదేశం మాదిరాజుచే ఎస్టీల గృహప్రవేశం

**-ఆనందోత్సాహంలో గిరిపుత్రులు**



చౌడేపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త: స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌లో భాగంగా 2047కెల్లా పేదరికమే వుండరాదన్న కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునందుకొన్నాడా నాయకుడు... ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి4కు ఆకర్షితుడై అప్పటి వరకు దార్బాలిన్ గుడిసెల్లో నివసిస్తున్న యానాదులను దత్తత తీసుకొని అన్ని విధాలా సాయమందిస్తున్నాడు. మండలంలోని శెట్టిపేట పంచాయతీ ఎర్రగంగనపల్లికి చెందిన మాదిరాజు లక్ష్మణరాజు(పతిరాజు) తేదేపాలో సీనియర్ నాయకుడుగా వున్నాడు. ప్రభుత్వం అమలు పరచుతున్న పి4లో భాగంగా ఎస్టీల ఇళ్ళను దత్తత తీసుకొన్నాడు. అదే గ్రామంలో అప్పటి వరకు మొండి గోడలుగా కనిపిస్తున్న ఇళ్ళను తన సొంత నిధులతో పక్కా గృహాలను నిర్మించి, వారిచే గృహ ప్రవేశం చేయించాడు. అంతే కాకుండా ప్రతి ఇంటికీ నిత్యావసర సరుకులు, దుస్తులు అందించి దాతృత్వాన్ని చాటుకొన్నాడు. పండుగలా జరిగిన ఈ కార్యక్రమంలో తేదేపా యువనేత మాదిరాజు ప్రదీప్‌రాజు, నారాయణరాజు, శంకర్‌రాజు, సింగిల్‌విండో ఛేర్మన్ హరిప్రసాద్ రాయల్, కార్తీక్‌మురళీధర్, విద్యాసాగర్, నాగరాజురెడ్డి, రెడ్డిప్రసాద్, వెంకట్రమణ, పి4అధికారులు అనిత, మోహన్, సిబ్బంది, తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్యసాయి చిత్రపటం ఊరేగింపు



శ్రీకాళహస్తి,నవంబర్ 23 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలో ఆదివారం సత్యసాయి శతజయంతి ఉత్సవాలు సందర్భంగా రాత్రి బాబా చిత్రపటాన్ని పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సత్యసాయి కమిటి నిర్వాహకులు పాండురంగయ్య సారధ్యంలో మహిళలు, వృద్దులు భజనలు చేసుకుంటూ ముందుకు సాగారు. ఊరేగింపు సందర్భంగా బాబా చిత్రపటాలను విద్యుత్ దీపాలతోనూ, పూలతో ముస్తాబు చేసారు. సత్యసాయి బాబు భజనలు చేసుకుంటూ ప్రసాదాలు పంపిణి చేస్తూ ముత్యాలమ్మగుడివీధి నుంచి ఊరేగింపు సాగింది.

**కేబుల్ వైర్లు ఇక్కట్లు::**

బాబా చిత్రపటం ఊరేగింపు కార్యక్రమాలు ఆధ్యాత్మిక చింతనతో ముందుకు సాగుతుండగా పెండ్లి మండపం వద్ద రథంపై ఉన్న గొడుగుకు డిష్,ఇంటర్నేట్ కనెక్షన్ వైర్లు తగిలి రథంపై ఉన్న బాబా గొడుగు విరిగి పడింది. అయితే అక్కడ విధి నిర్వహణలో ఉన్న పోలీసు కానిస్టేబుల్ శివ సుబ్రమణ్యం చొరవ చూపి వైర్లను తొలగించి ఊరేగింపును సజావుగా సాగించారు.

## బాధితుడికి రూ.6 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే



పుత్తూరు (నగరి) , నవంబరు 23 ప్రభాతవార్త : అనారోగ్యంతో మంచాన పడిన ఒక బాధితుడికి ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 6 లక్షలు మంజూరు చేయించారు. నగరి మునిసిపాలిటీ నెత్తంకండ్రిగకు చెందిన గంగాధర్ బాబు చెన్నైలోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సాధారణంగా చికిత్స పూర్తయి బిల్లులు సమర్పించిన తర్వాత సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి నిధులు విడుదలవుతాయి. అయితే తీవ్ర అనారోగ్యంతో వున్న గంగాధర్‌బాబుకు అత్యవసర సహాయం అవసరమైన ఒదున చికిత్స పొందుతుండగానే నేరుగా చెన్నైలోని ఆస్పత్రికి ఆరు లక్షలు అందేలా ఎమ్మెల్యే చర్యలు తీసుకున్నారు. దీంతో బాధితుడి ప్రాణాలు కాపాడినట్టయిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## నారా భువనేశ్వరికి సాదర వీడ్కోలు



కుప్పం, నవంబర్ 23 ప్రభాతవార్త : నాలుగు రోజుల కుప్పం పర్యటన నిమిత్తం విచ్చేసిన సిఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పర్యటన ముగించుకుని ఆదివారం ఉదయం 11.30గంటలకు స్వగృహం నుంచి బెంగళూరుకు బయలుదేరారు. ఈ సందర్భంగా నారా భువనమ్మకు ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎంఉడా ఛైర్మన్ బిఆర్ సురేష్‌బాబు, కడ సభ్యురాలు సుగుణమ్మ, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్ తదితరులు సాదర వీడ్కోలు పలికారు.

# 25న పంచమీ తీర్థానికి పటిష్ట ఏర్పాట్లు










**-చక్రస్నానం మధ్యాహ్నం 12:10 గంటలకు ముహూర్తం**

తిరుచానూరు, నవంబర్ 23 ప్రభాతవార్త: తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన నవంబరు 25వ తేదీ మంగళవారం జరుగనున్న పంచమీ తీర్థానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం టిటిడి పటిష్ట ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా టిడిపి ఇంజినీరింగ్ శాఖ పంచమీ తీర్థం నిర్వహణకు అవసరమైన క్యూలైన్లు, బ్యారీకేడ్లు పనులను పూర్తి చేశారు. అనంతరం భద్రతా సిబ్బంది 600 మంది, స్కౌట్స్ అండ్ గైడ్స్ 200, ఎన్.సి.సి.విద్యార్థులు 200, శ్రీవారి సేవకులు 900, పోలీస్ సిబ్బంది 1600 మందితో భద్రతా ఏర్పాట్లు చేపట్టనున్నారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన హోల్డింగ్ పాయింట్లు నుండి తిరుచానూరు పద్మాసరోవరానికి చేరుకోవాల్సి ఉంటుంది. భక్తుల కోసం 1. జడ్పీ హైస్కూల్ 2. పూడి ఏరియా 3. నవజీవన్ ఆసుపత్రి సమీపంలో ఏర్పాటు చేసిన హోల్డింగ్ పాయింట్లు నుండి మాత్రమే భక్తులు పద్మసరోవరంకి చేరుకోవాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా 284 శాశ్వత, తాత్కాలికం, మొబైల్ మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. ఇందుకు అవసరమైన అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమించారు. అనంతరం పంచమీ తీర్థం రోజున హోల్డింగ్ పాయింట్లు వద్ద 34 ఎల్ఈడి స్క్రీన్‌లు, పద్మసరోవరం వద్ద 4 స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం దాదాపు 150 అన్న ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేశారు. అదే విధంగా క్యూలైన్లలోని భక్తులకు అవసరమైన త్రాగునీరు, అల్పాహారం, అన్న ప్రసాదాలు, మజ్జిగ పంపిణీ చేయనున్నట్లు వివరించారు.